# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, సెప్టెంబర్ 27, 2023 పేజీలు :




సబ్బండ వర్గాల

## ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

**-చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కలెక్టర్ ప్రావీణ్య**

**వరంగల్, సెప్టెంబర్ 26, మనం ప్రతినిధి :** సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం న్యూ శాయంపేట జంక్షన్ పద్మాక్షమ్మ రోడ్డు వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపి పసునూరి దయాకర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా రజక సంఘాల నాయకులతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో -మిగతా 2లో



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా

## ఘన నివాలులర్పించిన ఎమ్మెల్యే నన్నపునేని



తెలంగాణ సాయుద పోరాట యోదురాలు, స్వర్గీయ చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా హనుమకొండ లోని న్యూ శాయంపేట జంక్షన్ లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపీలు,కుడా చేర్మెన్,కలెక్టర్, మున్సిపల్ కమిషనర్,ఇతర ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడు తూ.. చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని, అధికారికంగా నిర్వహించడం మనందరికి గర్వ కారణం అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన దీర వనిత ఆడబిడ్డ అయినా మగవారి కంటే ఎక్కువగా దైర్య సాహసాలు ప్రదర్శించారన్నారు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నామని కుల వృత్తులకు పూర్వ వైభవం తెచ్చేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు ఐలమ్మ స్ఫూర్తితో, వారు చూపించిన బాటలో తెలంగాణ బిడ్డలందరూ రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కంకణ బద్దులు కావాలని కోరు కుంటున్నానన్నారు. గతపాలకులు బిసిలందరిని ఓట్లుగా భావించారు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం బిసిల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నా రన్నారు. బీసీలను విడదీసి రాజకీ యాలు చేయాలని కొందరు భావిస్తున్నా రని అట్లాంటి జిమ్మిక్కులు ఇక్కడ నడవవని -మిగతా 2లో



## స్టేషన్ ఘన్‌పూర్ ను సిద్దిపేట సరసన నిలబెడతా

**ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** గ్రామ గ్రామాన ఉన్న సమస్యలు తెలిసిన నేను వాటన్నింటినీ పరిష్కరించి అభివృద్ధిలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని సిద్దిపేట సరసన నిలబెడతానని ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండ పార్టీ కార్యాలయం ప్రారంభించి గ్రామస్థాయి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. గ్రామ సర్పంచి చల్ల ఉమా సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 1994, 99లో ఎమ్మెల్యేగా 2014లో మీ ఆశీర్వాదంతో ఎంపీగా ఎన్నికయ్యాను. 30 ఏండ్లుగా



రాజకీయాల్లో గుర్తింపు వచ్చింది అది మీరు పెట్టిన రాజకీయ బిక్ష. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ఎమ్మెల్సీగా శక్తి మేరకు అభివృద్ధి చేశా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మరో మారు మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి. అభివృద్ధిలో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాన్ని సిద్దిపేట సరసన నిలబెడతా అన్నారు. "6 గ్యారంటీలు ఎలా సాధ్యం" కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉన్న కర్ణాటకలో అమలు చేయని 6 గ్యారంటీలను అధికారం లేని తెలం గాణలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. 70 -మిగతా 2లో

## అన్నదాతలకు అండగా సీఎం కేసీఆర్

**రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం**

**వర్ధన్నపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులను పంపిణి చేసినారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఖిలా వరంగల్ మండలానికి 362 మంది రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్ పుట్ సబ్సిడీ)



కింద మంజూరు అయిన 2 కోట్ల 65 లక్షల రూపాయల విలువ గల చెక్కులను నాయుడు పెట్రోల్ పంప్ దగ్గర గల వినయ్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు భరోసా కల్పించాలని ఎకరాకు 10 వేల -మిగతా 2లో

## జనగామ జిల్లాను 'ఐలమ్మ జిల్లా' గా నామకరణం చేయాలి

### -సంఘం రాష్ట్ర నాయకుడు వీరన్న

**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** జనగామ జిల్లాను చాకలి ఐలమ్మ గా నామకరణం చేయాలని రజక సంఘం రాష్ట్ర నాయకుడు వీరన్న అన్నారు. మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ 128 వ జయంతి వేడకలు మంగళవారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు వీరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాగల ఉపేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తునందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రములో 12 శాతం ఉన్న రజకులకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మండల రజక డీకొండ రాజు, జనగామ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు ఏదునూరు నరేష్, కొలిపాక రాములు, లింగాల గణపురం మండల కుల పెద్ద మనుషులు లింగరాజు, భద్రయ్య, కృష్ణ, శంకరయ్య, నరసింహులు, ఎదునూరి పద్మ, బద్రి, మందిని కిష్టయ్య, దీకొండ అరవపెల్లి యాదగిరి, శీను, ఎంఆర్పీఎస్ నాయకుడు సందేన రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

**మొదటి పేజీ తరువాయి...** స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్ ను సిద్దిపేట సరసన నిలబెడతా

**మొదటి పేజీ తరువాయి...**ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక స్కాములు, అవినీతిలో కూరుకు పోయిందన్నారు.

" బిజెపికి సింగిల్ డిజిట్"

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తామని కలలు గంటున్న బిజెపికి సింగిల్ డిజిట్ మాత్రమే వస్తుందన్నారు. గత పది ఏళ్లుగా ఉచిత కరెంటు, రైతు బీమా, రైతుబంధు, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టు, దళిత బందు, కళ్యాణ లక్ష్మి, ధాన్యం కొనుగోలు మొదలైన పథకాల అమలులో ఆదర్శంగా నిలిచిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాలులర్పించిన ఎమ్మెల్యే నన్నపునేని

**మొదటి పేజీ తరువాయి...**అందరం ఒక్కటిగా ఉన్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరిచి ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు

## అన్నదాతలకు అండగా సీఎం కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి...**రూపాయల నష్ట పరిహారాన్ని అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. రైతు బందు, రైతు భీమా, ఉచిత విద్యుత్, సాగు నీరు అందిస్తూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం 43, 44 డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 24 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా మంజూరు అయిన 24 లక్షల 2 వేల 784 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ పచ్చిమట్ల శివరాజ్ గౌడ్‌కు ఇవ్వాలి

### -నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష
### -బీసీ లను అన్యాయం చెయ్యోద్దు
### -బీసీల డిమాండ్







**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 26 :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను రెండు నియోజక వర్గాలను బీసీ లకు కేటాయిస్తారని చర్చించుకుంటున్న సందర్భంలో భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కు కేటాయించాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ గతంలో బీసీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షునిగా, ప్రస్తుతం డిసిసి ప్రధాన కార్యదర్శిగా, 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కి అత్యంత సన్నిహితుడుగా, భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నా నంటూ అన్ని విధాలా ఆదుకుంటూ ముందు వరుసలో ఉంటాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పేరు పరిశీలనకు వార్ రూమ్ వరకు వెళ్ళింది. నియోజకవర్గ ప్రజలు ఈసారి బీసీ వర్గానికే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని మేమంతా శివరాజ్ గౌడ్ కు వెన్నుదన్నుగా ఉండి గెలిపించుకుంటామని బలంగా విశ్వసిస్తున్నారు. భువనగిరి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా టికెట్ బీసీ లకు కేటాయించి, భువనగిరి టౌన్, భువనగిరి, వలిగొండ మండలాల్లో ఉన్నత విద్యావంతుడిగా, ప్రజలతో, కార్యకర్తలతో మంచి సత్సంబంధాలు ఉన్నటువంటి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కు ఇస్తే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## అక్టోబర్ 31 నుండి నవంబర్ 1,2 తేదీ వరకు రాజమండ్రిలో ప్రపంచ తెలుగు క్రైస్తవ మహా సభలు

**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** 2023 అక్టోబరు 31 నుండి నవంబరు 1, 2 వ తేదీ వరకు రాజమండ్రిలో జరుగనున్నాయని, ప్రపంచ తెలుగు క్రైస్తవ మహాసభలకు ప్రేమతో అందరిని (మిమ్ములను) ఆహ్వానించుచున్నాము, అభిషక్తులైన దైవజనులు దేవుని వాక్యమును అందించి ప్రతి ఒక్కరి నిమిత్తం ప్రార్థించెదరు. ఆయా ప్రాంతాలనుండి దేవుని ప్రజలు తమ సాక్ష్యములను పంచుకొనుటకు రానున్నారు. ప్రార్థించండి...సిద్ధపడండి. మరిన్ని వివరములకు 9000333777 అనే నంబరుకు కాల్ చేయాలని నిర్వాహకులు కోరారు.




## అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి





**జిడబ్ల్యూఎంసీ, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్/ కుడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి త్వరితంగా చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన హనుమకొండలో ఏర్పాటు చేసిన సరిగమపదనిస పార్కులో ధ్వంసం అయిన విగ్రహాలను, లైటింగ్ ను కమిషనర్ పరిశీలించి పార్క్ ను పటిష్టంగా నిర్వహించుటకు ఏజెన్సీ కు బాధ్యతలు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. తద్వారా వరంగల్ బస్ స్టేషన్ ను మోడ్రన్ బస్ స్టేషన్ గా పునర్ నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లను పరిశీలించి బస్సుల రాకపోలు తాత్కాలిక బస్ స్టేషన్ లో వెంటనే జరగాలని, కొత్త బస్టేషన్ పునర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం వరంగల్ ఎల్బీనగర్ లో కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న షాదీ ఖానా పనుల పురోగతిని పరిశీలించి పరిశీలించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు తదితరులు ఉన్నారు.



## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి

### -108 రకాల నైవేద్యాలను అందుకున్న విఘ్నేశ్వరుడు



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 'ఓ' సిటీలోని క్లబ్ హౌస్ లో కొలువుదీరి పూజలందుకుంటున్న గణనాధునికి 108 రకాల నైవేద్యాలను సమర్పించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి నన్నపునేని వాణి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు



**వరంగల్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మకు నివాళులు అర్పించిన వారిలో డిసిపి లు అదనపు డిసిపి లు, ఏసిపి లు, ఆర్ఐ, ఇన్స్పెక్టర్లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 28న నర్సంపేట మెడికల్ కాలేజ్ నిర్మాణం శంఖుస్థాపన

### శంఖుస్థాపన చేయనున్న మంత్రి హరీష్ రావు



**నర్సంపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు హరీష్ రావు చేతుల మీదుగా నర్సంపేట మెడికల్ కాలేజ్ నిర్మాణం కొరకు శంఖుస్థాపన కార్యక్రమం ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి కెసీఆర్ ప్రత్యేక చొరవతో నర్సంపేట నియోజకవర్గ ప్రాంత ప్రజల ఆరోగ్య దృష్ట్యా మీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టి "నర్సంపేట మెడికల్ కాలేజ్" శంకుస్థాపన కార్యక్రమం" 28/09/2023 న ఉదయం 11.30 నిమిషాలకు నిర్వహించ తలపెట్టిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైద్య ఆరోగ్య శాఖామాత్యులు హరీష్ రావు, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మా సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత కవిత, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య తదితరులు పాల్గొనుచున్నారని, కావున ఇట్టి బృహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని నర్సంపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థి, యువత, మేధావులు, రైతులు, పార్టీలకు అతీతంగా నాయకులు, ఇతర ప్రజా సంఘాలు, సమస్త ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ



**కాజీపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** కాజీపేట లోని ఫాతిమా జంక్షన్ సెంటర్లో చాకలి ఐలమ్మ 128 వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని మంగళవారం కాజీపేట అఖిలపక్ష, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, చాడా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దేశ్ముఖులను, రజాకారులను తరిమికొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, అందుకే చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి చాకలి ఐలమ్మకు తగిన గౌరవం ఇచ్చిన రజక సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేసినారు. విగ్రహ దాత చలపతి, టిఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, పాలడుగుల శివకుమార్, పాలడుగుల అనిల్, ఎండి అఫ్జల్, ఎండి హుస్సేన్, టిడిపి నాయకులు బర్ల యాకూబ్, సిపిఐ నాయకుడు అశోక్, రజక సంఘం నాయకులు నాగేల్లి సమ్మయ్య, పాలడుగుల సదానందం, వాయిల్లా తిరుపతి, వైనాల బిక్షపతి, నార్లగిరి వెంకట్రాజు, నార్లగిరి తిరుపతి, కొలిపాక రామస్వామి, బాదాజీ సమ్మయ్య, కందరాములు, తిరుపతి, గండిపాటి సమ్మయ్య, రాముల సదానందం, గుడికందుల రుద్రాక్ష, కోదూరు రాజు, ఎం కుమారస్వామి, వి అనిల్, భాస్కర్, మణికుమార్, రాజు, లక్ష్మయ్య, సంపత్ , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరికలు





### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 65 వ డివిజన్ సుబ్బయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారు సమ్మయ్య, మధుకర్, శ్రీపతి కట్టయ్య, అనిల్, రమేష్, రాజమ్మ, చింతల సమ్మక్క, బందారి ఎల్లయ్య, శ్రీపతి కనకరాజమ్మ, శ్రీపతి సంపత్, రజిత, మహేశ్వరి, రాజ్ కుమార్, తదితరులు వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్స్ కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే అరూరి



**భీమారం, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 55 వ డివిజన్ భీమారం లో నూతనంగా 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గౌడ కులస్తులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గౌడ కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం గౌడన్నలు అందించిన నీరాను ఎమ్మెల్యే రుచి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కులస్తులు పాల్గొన్నారు.

## ప్రతీ వ్యక్తి పుట్టిన రోజున ఒక మొక్క నాటాలి

### -ఎస్సై తోట మహేందర్ రెడ్డి...



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సై తోట మహేందర్ తన జన్మదినం సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వనప్రేమికుడు నల్గొండ సమ్మయ్య తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై తోట మహేందర్ మాట్లాడుతూ తన పుట్టిన రోజుకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులకు, మీడియా మిత్రులకు, గ్రూప్ సభ్యులకు ప్రజా ప్రతినిధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజు నాడు కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, స్వామీ, శశి కుమార్, స్వామి, క్రాంతి కుమార్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

### -జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మహిళల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తానని జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం శుభాంజలి మండల సమాఖ్య కార్యవర్గ సమావేశానికి జడ్పిటిసి హాజరై మండల సమాఖ్య కార్యాలయంలో నీటి సమస్య ఉండగా ఆ సమస్యను మహిళా సమాఖ్య సభ్యులు జడ్పిటిసి దృష్టికి తీసుకవెళ్లగా. వేంటనే రూ.70000/- తో వాటర్ ట్యాంక్ పైప్ లైన్ కోసం స్వచ్ఛందంగా ఆర్థిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకరయ్య, సీసీ లు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేష్, శ్రీధర్, డైరెక్టర్ ఆంజనేయులు, ఉపేందర్, బాలరాజు, మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు

# ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా






**బాలసముద్రం, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** ఆశా వర్కర్స్ కు ఫిక్స్‌డ్ వేతనాలు, ప్రమాద భీమ, ఇఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ నాయిని హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నాకు సంఘీభావం తెలిపారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేసి, చెల్లించాలంటూ సంఘీభావం తెలిపారు. ఆశా వర్కర్స్ కు ఫిక్స్‌డ్ వేతనాలు, ప్రమాద భీమ, ఇఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నాకు సంఘీభావం తెలిపిన నాయిని. ఆశా వర్కర్స్ కు ఫిక్స్ డ్ వేతనాలు, ప్రమాద భీమ, ఇఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్స్ కు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఆశా వర్కర్స్ కు ఫిక్స్ డ్ వేతనాలు 18,000 లు నిర్ణయించాలని, పిఎఫ్ఇఎస్ఐ., ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్స్ పరిష్కారించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో106 రోజులు సమ్మె, ధర్నాలు చేసిన, కలెక్టర్ ఆఫీస్ల ముందు ముట్టడి చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదు రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్స్ పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందినా వారు. వీరు ఎప్పటికప్పుడు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వం ఆదేశించిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ముఖ్యంగా కరోన సమయంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్ల పాత్ర పోషించారు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను గాలికొదిలేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు వెంటనే ఫిక్స్ డ్ వేతనాలు 18,000 లు నిర్ణయించాలని, పిఎఫ్ఇఎస్ఐ, ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు.మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలంటూ చెల్లించాలంటూ హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నాకు నాయిని సంఘీభావం తెలిపారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలంటూ తెలంగాణా రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం (ఎఐటియుసి) ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా చేస్తున్న హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాలు నిర్వహిస్తూ అనేక ఆర్థిక మానసిక క్షోభకు గురవుతున్నారు. జిల్లాలో ఉన్న బకాయి బిల్లులను వెంటనే మంజూరు చేయాలనీ, పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యావసర ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి రూ.25 స్లాబ్ ఇవ్వాలని, కార్మికులకు వెంటనే పిఎఫ్ఇఎస్ఐ. సామాజిక భద్రత భీమా కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, నాయిని ఉదయ రెడ్డి, ఆశా వర్కర్స్ సిఐటియుసి అధ్యక్షుడు రాగుల రమేష్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ధర్ముల రామమూర్తి, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## "చిట్యాల ఐలమ్మ" చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత

**నర్సంపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** సెప్టెంబర్ 26 వారి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం నర్సంపేట పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చిట్యాల ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న సందర్భంగా వారి త్యాగాలను పోరాట



స్ఫూర్తిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. చిట్యాల ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. దేశంలో మరెక్కడాలేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని చెప్పారు. సబ్బండ కులాల జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మకంగా అభివృద్ధి పరుస్తోందని, బీసీ, ఎంబీసీ మహిళల సంక్షేమం కోసం తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, రజక సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల ప్రతనిధులు పాల్గొన్నారు.

## గణపతి ప్రత్యేక పూజలో పాల్గొన్న సర్పంచ్, ఎంపీటీసీ

**పర్వతగిరి, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** పర్వతగిరి మండల కేంద్రం లోని ఫ్రెండ్స్ యూత్, గౌడ సంఘం, అభ్యుదయ యూత్, ఆర్యవైశ్య సంఘం, పద్మశాలి సంఘం, అల్లూరి యువజన సంఘం, గజముఖ సంఘం, రజక సంఘం లలో ఏర్పాటు చేసిన గణనాథుల దగ్గర నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, వివిధ సంఘాల సభ్యులు దారం రాంచందర్, శ్రీరాముల కిరణ్, మడ్డి వంశీ, మద్దెల మణికంఠ, చిదురు శంకర్, చెనమాల అనిల్, చిదురు మధు, ఏదేల్లి ప్రదీప్ ముద్దేన రాహుల్, ఏదేల్లి ప్రశాంత్, చెనమాల శివాజీ, బాసాని బికపతి, బాసాని ప్రసాద్ బాసాని సంజీవ, బాసాని సత్యనారాయణ, బాసాని విజయ్ కుమార్, బాసాని సంపత్ పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలి





**-గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి**
**-డిజె సౌండ్లు ఉపయోగిస్తే కటిన చర్యలు**
**-అన్ని శాఖల కో ఆర్డినేషన్ తో నిమజ్జనం విజయవంతం చేయాలి**
**డిసిపి సీతారాం**

**జనగామ, సెప్టెంబర్ 26, మనం ప్రతినిధి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు నిర్వహించే నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించుకోవాలని జనగామ డిసిపి సీతారాం అన్నారు. జనగామ స్థానిక పోలీస్ స్టేషన్లో ఏసిపి దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో డిసిపి సీతారాం పాల్గొని మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి తరలివస్తున్న గణపతుల ముందు డిజె సౌండ్ లతో శబ్ద కాలుష్యం చేయరాదని శబ్ద కాలుష్యానికి వ్యతిరేకంగా నిర్వహించే డిజె సౌండ్లకు పరిమిషన్ లేదని తెలిపారు. నిమజ్జనానికి తరలివస్తున్న గణేష్ రతాల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. గణేష్ నిమజ్జనానికి జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల చెరువులో అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసి అన్ని శాఖల అధికారులకు సహకరించాలని అన్నారు.

# ఐలమ్మ పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** తాటికొండ గ్రామంలో ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు స్థానిక సర్పంచి చల్ల ఉమా సుధీర్ రెడ్డి విగ్రహానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు సంతోషదాయకమన్నారు. మంగళవారం తాటికొండ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద కొబ్బరికాయ కొట్టి ఘన నివాళులర్పించారు. ఆమె విగ్రమే కాదు ఆమెను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఆయన అన్నారు ఈరోజు ఐలమ్మ విగ్రహ ఏర్పాటులో పాల్గొన్న వాళ్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, అక్కనపల్లి బాలరాజు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ఐలోని సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, అక్కనపల్లి సత్తయ్య, డ్రైవర్ వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ ఉప్పలయ్య, బలరాములు, మహేష్, తిరుమలేష్. వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ అంజయ్య ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కోసం నా వంతు కృషి చేస్తానని ఏర్పాటులో నా వంతు భాగస్వామ్యం ఉంటుందని ఆయన అన్నారుఎంపీటీసీ నరసింహులు, మండల పార్టీ అధ్యక్షుడు గణేష్, పొన్న బిక్షపతి, పొన్న శ్రీనివాస్, సురేష్, మాజీ సర్పంచ్ గట్టు రాజయ్య, ప్రసాద్, రాజు, ఆంజనేయులు, రవి, శేఖర్, డాక్టర్ రాజేశ్వర్ పొన్న రమేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారుఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో అయిలమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుఐలమ్మ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుపాక రవి ఎంపీపీ రేఖ గట్టయ్య, ఉప సర్పంచ్ ఐలయ్య లతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, నియోజకవర్గంలోని పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు

# మధ్యాహ్న భోజన వర్కర్లకు సిఐటియు మద్దతు




**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ ముందు మిడ్ డే మీల్స్ వర్కర్స్ సమ్మెకు సిఐటియు మద్దతు ప్రకటించింది. ఈ యొక్క సమ్మెను సిఐటియు మండల కార్యదర్శి కట్ల నరసింహ చారి సంఘీభావం తెలుపుతూ వారు మాట్లాడుతూ మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిడ్ డే మీల్స్ వర్కర్స్ రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలో వంట వండి పిల్లలకు అన్నం పెడుతున్నారని, కనీసం వీరికి కనీస వేతనం అమలు చేయట్లేదని విమర్శించారు. గతంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సందర్భాల్లో సమ్మెలు చేస్తూ, ధర్నాలు చేస్తూ వీరి యొక్క సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి వీరి యొక్క హక్కులను సాధించుకోవడంలో సిఐటియు ఎంతో కృషి చేసిందని అన్నారు. రెండు నెలల క్రితం మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు జీతాలు పెంచాలని చెప్పి రాష్ట్ర తెలంగాణ భవన్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తే వెయ్యి రూపాయలు నుంచి 3000 రూపాయలు చెల్లిస్తామని కమిషనర్ గారు చెప్పారు, అయినా ఇప్పటివరకు వారికి మూడు వేల రూపాయలు ఇవ్వడం లేదని అన్నారు. గతంలో వీరికి గౌరవ వేతనం లేని సమయంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెలు చేసి వేయి రూపాయలు సాధించుటలో సిఐటియు ముందుండి సమ్మె చేయటం జరిగిందన్నారు. మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న బిల్స్ ని వెంటనే ఇవ్వాలని, మిడ్ డే మీల్స్ సమస్యలను ఈ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం చర్చలు జరిపి వీరి యొక్క సమస్యల్ని పరిష్కరించాలని అన్నారు. పరిష్కరించని యెడల సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 128 వ జయంతి వేడుకలు



**నర్మెట్ట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని రచక సంఘ భవనంలో సాకలి ఐలమ్మ 128 వ జయంతి వేడుకలను సంఘ భవనంలో రజకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత సాకలి ఐలమ్మ మహిళలందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కాగా మండలంలోని హనుమంతపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి శ్రీనివాస్, హనుమంతపూర్ సర్పంచ్ పగడాల విజయ నరసయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ప్రజ్ఞాపురం అంజయ్య, చంద్రయ్య, రామయ్య, నరసింహులు, శ్రీనివాస్, రాములు, కనకయ్య, తిరుపతి, రమేష్, సంపత్, మల్లేష్, ఆంజనేయులు, ప్రవీణ్, రాజేష్, నర్సింలు గణేష్ కరుణాకర్ నరేష్ గుడి కందుల నరహరి లొంక కృష్ణమూర్తి, అబ్బ సాయిలు, సత్తయ్య, రామగుండం యాదగిరి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ




**నర్మెట్ట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నర్మెట్ట సిఐ నాగబాబు, ఎస్సై అనిల్ కుమార్, ఎస్సై నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నర్మెట్ట తరిగొప్పుల మధ్యలో మరియాపురం ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ నెంబర్ ప్లేట్ లేని బండ్లను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు సిఐ నాగబాబు తెలిపారు.

## (పిల్లల హక్కుల పట్ల అవగాహన



**వాజేడు, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మండల పరిధిలో గల ఇప్పగూడెం ప్రాథమిక పాఠశాలలో కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో చిన్న పిల్లల హక్కుల గురించి వివరించారు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామి హక్కు, అభివృద్ధి చెందే హక్కు, ఇవన్నీ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 24 లో పొందపరిచి ఉన్నాయని వాజేడు మండలం కోఆర్డినేటర్ కామేష్ పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎం విజయశ్రీ, క్లస్టర్ ఆనిమేటర్ రమాదేవి పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన వేళ నేడు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



**వరంగల్, సెప్టెంబర్ 26, మనం న్యూస్** : వినాయక నిమజ్జనం పురస్కరించుకొని నగరంలో నేడు శోభాయాత్ర నిర్వహించబడుతొంది. వరంగల్, హన్మకొండ, కాజీపేట పరిధిలో నగరంలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాని ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ మంగళవారం వెల్లడించారు.

ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా నేడు అనగా 27-09-2023 మధ్యాహ్నం 02.00 నుండి మరుసటి రోజు గురువారం తేది 28-09-2023 ఉదయం 10.00 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళింపులు, ఆంక్షలు కోనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

భారీ వాహనాలకు ట్రాఫిక్ మళ్ళింపు ఆంక్షలు :

1. ములుగు,భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను. భూపాలపల్లి, పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను.

2. భూపాలపల్లి, పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్‌పీరీలు, గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.

3. సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు. వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు ఆమలవుతాయి.

4. ములుగు, పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సిపిఓ అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండు కు చేరుకోవాల్సిఉంటుంది.

5. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సిపిఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

6. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళు ళ బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.

7. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సు గుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు :

8. సిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళే రోడ్డు ద్వారా వెళ్ళవలెను, 6 అడుగుల కన్న ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలతో కూడిన వాహనాలు, వినాయక విగ్రహాలతో కూడిన లారీలు సిద్దేశ్వర గుండంలో నిమజ్జనమునకు అనుమతించబడవు, ఇట్టి వినాయక విగ్రహ వాహనాలు నిమజ్జనం గురించి కోట చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువులకు వెళ్ళవలెను.

9. శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.

10. కోట చెరువు వైపు నిమజ్జనం కొరకు వెళ్ళే వాహనాలు పెద్దమ్మగడ్డ, ములుగు జంక్షన్, ఎంజీఎం, ఆటోనగర్ మీదుగా కోటచెరువుకు వెళ్ళవలెను.

11. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.

12. చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఏనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.

13. కోట చెరువులో వినాయక విగ్రహ నిమజ్జనం అనంతరం వాహనాలు హనుమాన్ జంక్షన్, పెద్దమ్మగడ్డ నుండి కేయూసి జంక్షన్ మీదగా తిరిగి వెళ్లాల్సి వుంటుందని, కావున వాహనదారులు, గణేష్ నవరాత్రి మండప నిర్వాహకులు పోలీసుల సూచనలను పాటిస్తూ గణేష్ శోభా యాత్ర ను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

## తెలంగాణ తెగువను చాటి చెప్పిన చాకలి ఐలమ్మ

### -హసన్‌పర్తి ఎస్సై అశోక్ కుమార్



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని హసన్‌పర్తి సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక విధాలుగా పోరాడి అటువంటి పరికరాలు ఉన్నట్లు కానీ ఆ కాలంలో రజాకార్లను ఎదిరించినటువంటి చాకలి ఐలమ్మను స్మరిస్తూ ఫోటోకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్, బిఆర్ఎస్ యకులు కందుకూరి చంద్రమోహన్, మీసం సురేందర్ రెడ్డి, దీకొండ బిక్షపతి, ఆరెపల్లి శ్రావణ్, మాటేటి కుమారస్వామి, నల్ల కిరణ్, రజక సంఘం గౌరవ అధ్యక్షులు ఎలక రాజు సదానందం, గోపరాజు యాదగిరి, గోపరాజు డాక్టర్ వెంకన్న, తంగళ్ళపల్లి రాజు, గుడి కందుల సుధాకర్, నరసయ్య, క్రాంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో ప్రజలు మోసపోలేరు






### -కాంగ్రెస్ కు చురక లంటించిన కడియం
### -మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కడియం

**చిల్పూర్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** అమలు కాని హామీలు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటే ప్రజలను నమ్మి మోసపోలేరని మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆ పార్టీకి గాటుగా చురకలంటించారు. మండల కేంద్రంలో, అలాగే మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కడియం శ్రీహరి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ఏ ఒక్కరు సహించరని ఆయన అన్నారు. దేశంలోని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేరాయని ఆయన ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల్లో హామీలను నెర వేర్చిన తర్వాతే తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా హామీలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించలేరని ఆయన అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని ఆయన గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదంలో వెనుకంజ వేసిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన అనంతరం కేసీఆర్ పాలనలో 2014 నుండి తెలంగాణ రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే ముందంజలో ఉన్నదని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరొక్కసారి అవకాశం ఇస్తే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధిలో కడియం శ్రీహరి మార్క్ ఏంటో చూపిస్తానని ఆయన అన్నారు. అంతేకాక ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు మరింత సుభిక్షంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు ప్రజలతో పాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, ఎంపీపీ సరిత బాలరాజు, చిలుపూరు గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, చిల్పూర్, చిన్న పెండ్యాల గ్రామ సర్పంచ్ లు ఉద్యమారి రాజకుమార్, మామిడాల లింగారెడ్డి ,ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య , మండల పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, ఇల్లందుల సుదర్శన్, తాళ్లపల్లి సంపత్, క్రాంతి కుమార్, మండల రైతు సమితి కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, నాయకులు గజ్జల దామోదర్, బత్తుల రాజన్ బాబు, గద్దమీద వెంకటస్వామి, తాళ్లపల్లి ఎర్రోళ్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.శ్రీ భూగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి : చిల్పూర్ మండలంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీప్రసన్న లు కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** నల్లబెల్లి మండల కేంద్రం శివారులోని రేవుల కుంట మీదుగా లెంకాలపల్లి గ్రామానికి వెళ్ళే దారి కొంతకాలంగా గుంతలమయమైంది. పాదచారులు, వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అది గ్రహించి లెంకాలపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి శివప్రసాద్ తన సొంత ఖర్చులతో తాత్కాలిక మరమత్తు పనులను చేపట్టారు. సొంత ఖర్చుతో గుంతలను పూర్చి గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. తమ సమస్యలను పాలకులు పట్టించుకోకున్నా శివప్రసాద్ స్పందించి పరిష్కారం చూపుతున్నందుకు గ్రామ ప్రజలతో పాటు, సమీప గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## పేద వారికి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలంలోని గురిజాల గ్రామంలో మంగళవారం చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్, మధురవాణికు దుప్పట్లను వృద్ధులు, పేదవారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెవ సహోదర్, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ బీదలను, వృద్ధులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. దుప్పట్లు పంపిణీ చేసిన చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్, మధుర వాణి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ నరసయ్య, ఆముదాల సుమలత, చిన్నపెల్లి కమల, పాము నూరి సంగీత, సౌందర్య, సరిత, అఖిల, మేకల, సరిత పలువురు ఉన్నారు

# మండల కేంద్రంలో వీధి కుక్కల స్వైర విహారం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మండల కేంద్రంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చేరుకుని వచ్చిపోయే బాటసారులను కరవడానికి ప్రయత్నిస్తున్నాయని చీకటి వేళలో రోడ్లపై ఒంటరిగా నడవాలంటే వణుకు పడుతుందని కర్ర సహాయంతో ఇంటికి చేరుకునే పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం. చిన్నపిల్లలను, మేకలను కరవడం సర్వ సాధారణంగా జరుగుతూనే ఉన్నాయి. గ్రామంలో కుక్కలు వింత జబ్బుతో సోకి ఇళ్లలో తిరుగుతుండ ఉండడంతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందనిపిస్తుంది. దీనికి ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంతో అధిక సంఖ్యలో కుక్కలు వింత జబ్బు న పడి చస్తూ బ్రతుకుతున్నాయి. ఇదివరకు వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించి నివారణ చర్యలు చేపట్టే వాళ్లు ఈ మధ్యకాలంలో కుక్కల నివారణకు ఇలాంటి చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వీధి కుక్కల బారి నుండి రక్షించాలంటూ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు..

## ఘనంగా చెన్నారావుపేట ఎస్సై
# తోట మహేందర్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ సార్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, సర్పంచులు అనుముల కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి ఎంపీటీసీ శ్రీను, నాయకులు మజ్జిగ రాంబాబు, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కేశవరెడ్డి, మాజీ ఎంపిటిసి కుమారస్వామి, గట్ల రాంబాబు, రాసమల్ల సతీష్, కంకల రాజు, చెట్టబోయిన రఘు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆనందంగా ఉండాలన్నదే
# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**పర్వతగిరి, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** రైతు ఆనందంగా ఉండాలన్నదే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ అన్నారు. మండలంలోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీలో వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు అకాల వర్షం కారణంగా పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెక్కులను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్రం సహకరించక పోవడం వల్లే రైతులకు పంట నష్ట పరిహారం పంపిణీ ఆలస్యమైందని గత సంవత్సరం వడగండ్లతో పంటలు దెబ్బతిన్నాయని, కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. రైతుల పంట నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని, సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు కాబట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులను ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీర్యా, ఏఈఓ రవి, వార్డ్ సభ్యులు భూక్యా సరోజ, సునీత, వెంకన్న, రవీందర్, ప్రమీల, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో గణపతి మండపం వద్ద
# మహా అన్నదానం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. జల్లి గ్రామానికి చెందిన నర్సంపేట లోని ప్రముఖ శ్రీధర్ కిరాణం నిర్వాహకులు కొడకండ్ల బిక్షపతి, కొడకండ్ల శ్రీధర్-రజిని, కొడకండ్ల వినయ్-ప్రియాంక, కొడకండ్ల శ్రీనివాస్-సుష్మ దంపతులు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. గణపతి యూత్ అధ్యక్షులు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులు తండ రమేష్, క్యాషియర్ వంగపండ్ల చిన్నరాజు, కమిటీ సభ్యులు జంపాల భాస్కర్, పిల్లల వీరన్న, మంద శంకర్, పొలిశెట్టి సతీష్, మెండ విజేందర్, కేతిడి దేవా, దేశెట్టి సురేష్, గందె అభిలాష్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ చెందిన సుబ్బయ్య పల్లె గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ లా నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేకలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ నాయకులు, కార్యకర్తలు, కవిత పాల్గొన్నారు

## నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగాలి
### -టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్



**టేకుమట్ల, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్లో మంగళవారం టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ ఆర్గనైజేషన్ సభ్యులతో సమావేశం ఏర్పరిచి వారితో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగే విధంగా చూసుకోవాలన్నారు అలాగే టేకుమట్ల బ్రిడ్జి పైన నిమజ్జన కార్యక్రమం జరపరాదని, బ్రిడ్జి పైన ఎవరు నిలబడరాదు పూర్తిగా బ్రిడ్జి కింది వాగులో నిమజ్జన కార్యక్రమం జరపాలి లేకుంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవీందర్, రామారావు, స్వామి రావు, వివిధ గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## టికెట్ నాదంటే నాదే ఆశావాహుల ధీమా
### -వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో పోటాపోటీ
### -స్క్రీనింగ్ కమిటీకి నలుగురు అభ్యర్థుల పేర్లు ముందు వరసలో బందెల రాజభద్రయ్య

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేసులో పోటాపోటీగా నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ నలుగురు అభ్యర్థుల పేర్లు పిసిసి స్క్రీనింగ్ కమిటీకి పంపించినట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం. బందెల రాజభద్రయ్య, ఆర్కే నాగరాజు, సిరిసిల్ల రాజయ్య, నమిండ్ల శ్రీనివాస్, వీరి పేర్లను స్క్రీనింగ్ కమిటీకి పంపించారు. ఈ నలుగురిలో ముఖ్యంగా బందెల రాజభద్రయ్య ముందు వరుసలో ఉన్నట్లు అత్యంత సమాచారం. మాల సామాజిక వర్గానికి చెందిన బందెల రాజభద్రయ్య కాంగ్రెస్ పార్టీకి గత 30 సంవత్సరాలుగా సేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ బందెల రాజభద్రయ్య ప్రస్థానం యూత్ మండల అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులు, నగర ఎస్‌సి సెల్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, హసన్పర్తి మండల పెంబర్తి గ్రామం ఎంపీటీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్, టి పి సి సి ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ విభాగం కొనసాగుతున్నారు. 2018 లొ వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ రేసులో ఉండి గట్టి ప్రయత్నం చేశారు. అలయన్స్ లో భాగంగా తెలంగాణ జన సమితి పార్టీకి టికెట్ కేటాయించారు. తన రాజకీయ గురువు అయిన ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు ఆశీస్సులతో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుండి తన రాజకీయ ప్రస్తానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ముందుకు వెళ్తున్న బందెల రాజభద్రయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ వెంట నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయపరిశీలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకున ఈ నలుగురు పోటాపోటీగా ప్రచారాన్ని నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నారు. టికెట్ నాదంటే నాది అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఎస్సీలకు కేటాయించగా ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు జరిగాయి రెండుసార్లు టిఆర్ఎస్ అభ్యర్థి, ఒకసారి కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు.

# సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త నేరెళ్ళ నవీన్ చంద్ర ఆకస్మిక మృతి పై సంతాప సభ



**వరంగల్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ గర్వించదగిన పూర్వ విద్యార్థి, సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త నేరెళ్ల నవీన్ చంద్ర ఆకస్మిక మరణంపై కిట్స్ వరంగల్ లో సంతాప సభ నిర్వహించారు. కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం (కిట్స్ వా), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ వరంగల్) ఆధ్వర్యంలో గర్వించదగ్గ పూర్వ విద్యార్థి నేరెళ్ల నవీన్ చంద్ర ఆకస్మిక మరణంపై సంతాప సభను ఏర్పాటు చేసినారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25 న కిట్స్ వరంగల్ క్యాంపస్ సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్ లో నిర్వహించారు. ఈ సంతాప సభలో 2 నిమిషాల పాటు మౌనం పాటించి కిట్స్ వరంగల్ అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘంవారు విషాద హృదయాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, మాజీ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తమ ప్రగాఢ సానుభూతి ని నేరెళ్ల నవీన్ చంద్ర ఆకస్మిక మరణంపై వారి కుటుంబ సభ్యులకి తెలిపారు.కిట్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ కిట్స్ వరంగల్ గర్వించదగిన బిటెక్ పూర్వ విద్యార్థి ఆకస్మిక మరణం పట్ల కిట్స్ వరంగల్ కుటుంబం ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది. మొదటి బ్యాచ్ 1980 నుండి 1984 వరకు మెకానికల్ ఇంజనీర్, ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, నేరెళ్ల నవీన్ చంద్ర 15 సెప్టెంబర్, 2023. కిట్స్ వా అసోసియేషన్ కోసం అద్భుతమైన నిర్మాణాన్ని నిర్మించడానికి అద్భుతమైన రూపాన్ని తీసుకుంది. అతను వ్యవస్థాపకత, అభివృద్ధి నైపుణ్యాల గురించి విద్యార్థి సంఘాన్ని ప్రేరేపించారు, మంచి అభ్యాస సామర్థ్యాన్ని కలిగి ఉన్నారు అతను తన మంచి పారిశ్రామిక అనుభవాన్ని పంచుకోవడానికి మక్కువ కలిగి ఉన్నారు, పూర్వ విద్యార్థుల వ్యవహారాలకు లోతుగా కట్టుబడి ఉన్నారు. అతను ఎంతో మంది నిరు పేద విద్యార్థులకు నిరంతరం ఆర్థికంగా ఆదుకున్నారు. శ్రమకు ప్రత్యామ్నాయం లేదు అని సగర్వంగా నిరూపించారు అని ప్రిన్సిపాల్ తెలుపుతూ శోకతప్త హృదయాలతో కిట్స్ వరంగల్ కుటుంబ సమేతంగా అశ్రునివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, కిట్స్వా ఎగ్జిక్యూటివ్ సభ్యులు, 1980–84 బ్యాచ్ కిట్స్ వరంగల్ గర్వించదగిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం గొప్ప పారిశ్రామికవేత్తలు, ఇంజనీర్లు ఎ దయానంద రెడ్డి (ఎండి వసంత టూల్ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరబాద్), జె భీమ్ రావు (ఎండి కృతి కన్స్ట్రక్షన్, హైదరబాద్), ఏవి సత్యమోహన్, (ఎండి, త్రిలోక్ గాస్ ఎంటర్ ప్రైజెస్, వరంగల్), రాజం నాయుడు, రాధా కృష్ణ, ఎన్ సుధాకర్ రెడ్డి (రిటైర్డ్ ఈఈ), జనరల్ మేనేజర్ ప్రైవేట్ బిజినెస్ రాధ కృష్ణ, రాజం నాయుడు (సాఫ్ట్ వేర్ డెవలపర్), విజయ్ పాల్ రెడ్డి(రిటైర్డ్ ఈఈ), కె నాగరాజు (జిఎం ఇరిగేషన్), ప్రకాష్ (రిటైర్డ్ ఈఈ) వివిధ విభాగాల డీన్స్, డీన్ అకడమిక్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, వివిధ విభాగాల హెడ్స్ ప్రొఫెసర్ కె రాజ నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ఎం శ్రీకాంత్, ప్రొఫెసర్ పి శ్రీకాంత్, డా కె శివశంకర్, హెడ్, పిఎస్డి కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి ప్రభాకరా చారి, కిట్స్డబ్ల్యు ప్రొఫెసర్లు ప్రొఫెసర్ ఎం శ్రీలత, ప్రొఫెసర్ కె శివాని, ప్రొఫెసర్ బి రమాదేవి, డా పి ప్రభాకర్ రావు, డా శ్రీకాంత్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండోరోజుకు ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

**-వేతనం 18 వేలు పెంచి పిక్సుడ్ వేతనం నిర్ణయించాలి**
**-పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి**
**-పని బారం తగ్గించాలి**
**రెండవ రోజు మోకాళ్ళ మీద కూర్చొని నిరసన**




**మనం న్యూస్, రాయికల్, సెప్టెంబర్ 25 :** రాయికల్ పట్టణంలోని స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది.మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు .ఆదివాసి తుడు0 దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్ర0 రవీందర్ మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ దవాఖానాల్లో ఆశాలు పని చేయాలని , ఇంత పని చేస్తున్న ఆశ వర్కర్ లకు కేవలం రూ. 9,750/-లు పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నదని, ఇవి కూడ అందరికీ రావడం లేదని , ఒకవైపు పని భారం పెరిగింది. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలన0టుతున్నాయని, పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురౌతున్నామని. ఆశాల పారితోషికాలను రూ.18,000/- లకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నమని, పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు మరియు ప్రమాద భీమా సౌకర్యం రూ.5 లక్షలు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల న్నింటినీ వర్తింప చేయాలని అన్నారు .ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని ,మట్టి ఖర్చులు రూ.50,000/-లు ఇవ్వాలని,పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించ కూడదని,టిబి స్పూటమ్ డబ్బాలనుఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని ,టి.బి. లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని,ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ విడుదల చేయాలని అన్నారు .2021 ,14 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు.32 రకాల రిజిష్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సరాఫరా చేయాలని ,క్వాలిటీతో కూడిన 5 సం?రాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలనీ, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకపాక నీలిమ గొల్లవత్తిని వనిత,నల్ల రమ,అల్లే విజయ లక్ష్మి, కవిత,జక్కుల రజిత,సుజాత, వసంత,జలజ,లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్మార్ట్ సిటీ సదస్సుకు హాజరైన మేయర్



**వరంగల్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరంలో స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సదస్సుకు నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం స్మార్ట్ సిటీస్ మిషన్ జాయింట్ సెక్రెటరీ కునాల్ కుమార్ తో కలసి హాజరైనారు. వీరి వెంట స్మార్ట్ సిటీ వరంగల్ పిఎంఈ ఆనంద్ వోలేటి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మిల్స్ కాలనీ ఎస్ఐ రాజ్ కుమార్



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా రాజ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పరకాల గవర్నమెంట్ హాస్పిటల్లో మెగా రక్తదాన శిబిరం




**పరకాల, సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ముహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా పరకాల గవర్నమెంట్ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ ముహమ్మద్ ప్రవక్త (స.అ.వ) పుట్టినరోజు సందర్భంగా పరకాల పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తం నిలువలు లేక పరకాల ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు, మన పరకాల పట్టణంలో రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో 28/09/2023 గురువారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పరకాల నియోజకవర్గంలోని యువతరం స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే వారు 18 - 60 సంవత్సరాల మధ్య వయసు వారు 50 కిలోల కంటే ఎక్కువ బరువు కలిగి, ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయవచ్చునన్నారు. రక్తదానం చెయ్యండి - ప్రాణదాతలు అవ్వండి. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) 9490115105, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108, ఎస్కె ముస్తఫా 8639865411, ఎండి సాదిక్ అలీ 9866744204, బొట్టు కమలాకర్ 9951751796 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరని తెలిపారు.